# బీఆర్ఎస్‌తోనే ఖమ్మం అభివృద్ధి : మంత్రి అజయ్

### అజయ్ లోకల్.. తుమ్మల నాన్‌లోకల్
### ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ

ఖమ్మం, నవంబర్ 14: నేను ఇక్కడి వాడను, ఖమ్మం లోకల్ బిడ్డను.. ఇక్కడే ఉన్న.. ఇక్కడే ఉంటా.. నా ఇల్లు ఇక్కడే.. స్థానికేతరులకు ఖమ్మంలో స్థానం లేదు అని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. 45వ డివిజన్ మామిళ్ళ గూడెం నందు ఖమ్మం వెండి, బంగారం నగల సంఘం మాజీ అధ్యక్షుడు వెగ్గలం శ్రీనివాసరావు అధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్ కుమార్ మాట్లాడారు. ఖమ్మం అభివృద్ధిని కాంక్షించే వారికి మీ మద్దతు తెలపాలని కోరారు. ఖమ్మంపై నాకున్న తపన, కమిట్మెంట్ బయట నుంచి వచ్చిన వారికి ఉండదు అన్న విషయం ఆలోచించాలని కోరారు. సీఎం కేసీఅర్, కేటీఆర్ సహకారంతో రూ.2500 కోట్ల నిధులు తీసుకువచ్చి ఖమ్మంను అభివృద్ధి చేశానన్నారు. అభివృద్ధి ఇంకా కొనసాగాలి అంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, జక్కుల లక్ష్మయ్య, విజయ్, గుమ్మడివెల్లి శ్రీను, గౌరోజు వసంత్, సుంకర నర్సింహారావు, నర్సింహాచార్యులు, దేశరాజు వేంకటేశ్వరరావు, సదానందచారి, ఇనుగుర్తి వేంకటేశ్వరరావు ఉన్నారు.



ఇంటింటి ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి అజయ్‌కుమార్



రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

**అన్నా.. కల్యాణలక్ష్మితో అప్పులు తొలగాయి**
**పువ్వాడ ఇంటింటి ప్రచారంలో ఓ మహిళ**

ఖమ్మం, నవంబర్ 14: అజయ్ అన్నా.. మీరు గతంలో మా ఇంటికి వచ్చి కల్యాణలక్ష్మి చెక్కు ఇచ్చారు. ఆ డబ్బులతో చిన్న చిన్న అప్పులు తీర్చుకున్నాను అని ఒక మహిళ ఆప్యాయంగా పువ్వాడను పలకరించింది. ఆ చెక్కు ద్వారా పెళ్లికి చేసిన అప్పులు తీర్చుకోగలిగా.. కేసీఅర్‌కు, అజయ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 25వ డివిజన్ నందు ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ మంగళవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అవ్వా పెన్షన్ వస్తుందా.. అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం చేశారు. నాయకులు చింతల రేణుక, గుజ్జర ప్రసాద్, జీడిమెట్ల వెంకన్న, ఆడపా సత్యనారాయణ, గార్ల వెంకటేశ్వర్లు, నాగిశెట్టి రాధాకృష్ణ పాల్గొన్నారు.

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి అజయ్**

ఖమ్మం, నవంబర్ 15: వీవీసీ వెంకట రమణ గ్రూప్స్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి వెంకటరమణ ప్రసాద్ జయంతి సందర్భంగా మమత రోడ్ నందు సంస్థ అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ ప్రారంభించారు.

## అభివృద్ధి చేశానని చెప్పకోవడం సిగ్గుచేటు
### తుమ్మలపై ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ ఫైర్



మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 14: బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తే తానే అభివృద్ధి చేశానని తుమ్మల చెప్పుకోవడం సిగ్గుచేటు అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. రుద్రప్రదీప్ బీజేపీకి రాజీనామా చేసి మంగళవారం బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా 24వ డివిజన్ నందు ఏర్పాటు చేసిన సభలో పువ్వాడ మాట్లాడారు. వారితో పాటు వెంకటప్పయ్య, మల్లయ్య స్వామి, దార్ల శంకర్, కిరణ్‌కుమార్, కమటం శ్రీను, ఎస్ రమేష్, షేక్ సైదావలి, షేక్ చిన్న సైదులు, అల్లాఉద్దీన్, జి వాసు, రోశయ్య, వీరేందర్ రెడ్డి, షేక్ పాషా, ఎం లక్ష్మీ నారాయణ, కే శ్రీనివాస్ రావు,కేఎస్ సారంగపాణి, షేక్ పెద్ద సైదులు, ఈశ్వరరావుతో పాటు పలువురికి అజయ్‌కుమార్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. ఎవరు చేసిన అభివృద్ధిని వారు చెప్పుకుంటే బావుంటుందని, నేను చేసిన అభివృద్ధిని తుమ్మల చేసినట్లు చెప్పడం చూస్తే విస్మయం కలిగిస్తుందన్నారు. ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి కేసీఅర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుని ఖమ్మంను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, పిల్లి విజయ్‌పాల్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి ఎస్‌కే.రెహమాన్, గోలి రామారావు, రామ లక్ష్మి, నాగలక్ష్మి, తాజ్ ఉద్దీన్ ఉన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ 'కేసీఆర్' పాలనే

### బూడిదంపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పువ్వాడ అజయ్‌కుమార్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అజయ్ కుమార్

రఘునాథపాలెం, నవంబర్ 14: హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో మళ్లీ పాలన చేపట్టేది కేసీఆర్ అని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అజయ్ కుమార్ జోస్యం చెప్పారు. అభివృద్ధి ఆగొద్దంటే కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మంగళవారం మండలంలోని బూడిదంపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడారు. తొమ్మిదేళ్లలోనే రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. అభివృద్ధి ఆగొద్దంటే అజయ్ గెలుపు అనివార్యమన్నారు.

**కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి బతుకులే..**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వస్తే మళ్లీ చీకట్లమయం అవుతుందని అజయ్‌కుమార్ అన్నారు. రెప్పపాటు కూడా కరెంటు పోకుండా కరెంటు ఇస్తున్న కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మూడు గంటల కరెంటు చాలన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా పేర్కొన్నారు. గ్రామ నాయకులు అజయ్ కుమార్‌కు ఘనస్వాగతం పలికారు. సర్పంచ్ షేక్ మీరా సాహెబ్, నాయకులు వెంకటప్పారావు, మంచుకొండ సొసైటీ మాజీ చైర్మన్ తుమ్మలపల్లి మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు జెడ్పీటీసీ అజ్మీరా వీరూనాయక్, మంచుకొండ సొసైటీ అధ్యక్షుడు మందడపు సుధాకర్, మండల నాయకులు మద్దినేని వెంకటరమణ, మందడపు నర్సింహారావు, ఎంపీటీసీ, నాయకులు పాషా, రామకృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల సంయుక్త అధికారి సర్ఫరాజ్ ఆహ్మద్



మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, నవంబర్ 14: ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా కట్టుదిట్టమైన కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ ఆహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ కాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్‌ల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు స్లిప్‌ల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ పర్యవేక్షణకు సంబంధిత నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్‌ల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సి విజల్ యాప్‌పై అవగాహన కల్పించాలని, సి విజల్ యాప్‌ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. సూచనల మేరకు వెబ్ కాస్టింగ్ ప్రక్రియకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్ స్లిప్‌లు ప్రతి ఓటరుకు అందేలా కార్యాచరణ చేపట్టి, నోడల్ అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, సీపీవో ఏ.శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

## ఓపెన్ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 14: రాష్ట్ర ఓపెన్ స్కూల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 2023–24 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ, కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 8008403522లో సంప్రదించాలన్నారు.

## స్మార్ట్‌కిడ్జ్‌లో ఓటు హక్కుపై ప్రదర్శన



ఓటుపై అవగాహన కల్పిస్తున్న చిన్నారులు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 14: నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో మంగళవారం ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నెల 30వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు వేయాలని తెలుపుతూ ప్రదర్శన ద్వారా సందేశమిచ్చారు. ప్రతి ఒక్కరూ నవంబర్ 30న ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులు తమ ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ సుకన్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

**PLOT FOR SALE**



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

**WANTED DENTISTS**

★ జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. వివరాలకు సంప్ర|| 9966108455 & 9160782031.

NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616